SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ప్రజాసంఘ మాసపత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త శీర్షికలతో, వ్యంగ్యచిత్రాలతో,
తాజా సినీవార్తలతో వెలువడుచున్నది.
ప్రతివారంతిన్నకి చదువుదున్నారా.

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 257

విజయవాడ, బుధవారం 20 12-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు 12 పైసలు

'ఆహార మండలాలను ప్రస్తుతం రద్దు చేసే ప్రతిపాదన లేదు'

లోక్‌సభలో జగజీవన్‌రామ్ స్పష్టీకరణ

బఫర్ నిల్వలు పెరిగితే ఏకరాష్ట్ర మండలాల రద్దుపై పరిశీలన: జాతీయాహార బడ్జెట్ వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: దేశంలో ప్రస్తుతమున్న ఆహార మండలాలను రద్దు చేయడం గాని లేదా మార్చడంగాని ప్రమాదకరమని అందువలన వీటిని రద్దుచేయడం లేదా మార్పు చేయడం వంటి ప్రతిపాదన యేదీ ప్రభుత్వం ముందు లేదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, 30 లక్షల టన్నుల ధాన్యాల నిల్వలు సమకూడినప్పుడు ఏకరాష్ట్ర ఆహార మండలాలను రద్దుచేయడం లేదా మార్పు చేయడాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించగలదని, మార్కెట్ ధరలకు, ప్రొక్యూర్‌మెంటు ధరలకు మధ్య ఎక్కువగావున్న తేడా తగ్గించబడిందని, వచ్చేయేడాది పరిస్థితి కూడా ఆశావహంగానే వుంటుందని భావిస్తున్నామని తెలిపారు.

ఈ యేడాదిలో ఆహారోత్పత్తి 920 నుంచి 950 లక్షల టన్నుల మేరకు వుండగలదని భావిస్తున్నప్పటికీ బఫర్ నిలువలను తొంగిస్తే వినియోగదారులకు ధాన్యాలు మరింత సులభంగా అభిస్తాయికదా అని కొంత మంది ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసుసభ్యులు ప్రశ్నించారు.

వీరి అభిప్రాయంతో ఆహారమంత్రి ఏకీభవించలేదు.

ఉత్పత్తి, వినియోగాలకు సంబంధించిన పూర్తి వివరాలు అందేవరకు, జాతీయ ఆహార బడ్జెట్‌ను రూపొందించడం వాయిదాపడుతుందని శ్రీ చింతామణిపాణిగ్రహి ప్రశ్నకు కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే సమాధానంగా చెప్పారు.

వ్యవసాయ అంచనాల పద్ధతి వెరుగుపరచేందుకు కృషిజరుగుతున్నదని, ఇందుకు కొంతకాలం పట్టగలదని శ్రీ షిండే తెలిపారు.

శ్రీ వీరేంద్రకటారియా ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, 1968 లో కావలసిన ఆహారధాన్యాల వివరాలను చెలా రాష్ట్రాలు ఇంకా పంపలేదని చెప్పారు.

1968 లో కేంద్ర గిడ్డంగులనుండి వివిధరాష్ట్రాలకు ఏమేరకు ధాన్యాలు సరఫరా చేయగలమో ఇప్పుడే చెప్పజాలమని అందుచేత నెలసరి కోటాయింపులే కొనసాగుతాయని ప్రకటించారు.

బఫర్ నిల్వలను తగినంత పుంచాలన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకునే, ఆయా రాష్ట్రాల అవసరాలనుబట్టి సాధ్యమైనంత సమస్థాయిలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

శ్రీతెన్నేటి విశ్వనాథం. "కడుపు నిండా లేనిచో బఫర్ నిల్వలు పెంచలసడంలో అర్థమేమిటి?

శ్రీషిండే: "ధరలను నిలకడ చేయడంలో బఫర్ నిల్వలు సహాయపడతాయి.

గ్రామీణప్రాంతాలలో ధాన్యాలను నిల్వ చేయడంలో చాల వృథా జరుగుతున్నదని, దీన్ని తప్పించడానికి విశేషసంఖ్యలో పెద్దపెద్ద కంటైనర్లు తయారుచేసి, నష్టాలు లేకుండా సభకాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కొన్ని అనుబంధ ప్రశ్నలకు శ్రీ జగజీవన్‌రామ్ సమాధానమిచ్చారు.

మనలోమాట

పోస్టల్ సమ్మె పరిస్థితి విషమం

ఢిల్లీ, డిసెంబర్ 19 — పోస్టల్ సంఘ కార్యదర్శి శ్రీ లూథర్ పాష్కా సమ్మెకు పూనుకున్న ఉద్యోగులు తక్షణమే విధులకు హాజరుకావలసిందిగా ఆదేశించారు. ఇప్పటికే సమ్మెలో పాల్గొన్న 20 వేల మంది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. సమ్మెను విరమించి విధులకు హాజరుకావడానికి ఇదే సరైన సమయమని ఆయన పేర్కొన్నారు. సమ్మెకు పిలుపునిచ్చిన జాతీయ పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు ఈ నెల 23 నుండి సమ్మెను విరమించి విధులకు హాజరుకావలసిందిగా ఆదేశించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు ఈ నెల 23 నుండి సమ్మెను విరమించి విధులకు హాజరుకావలసిందిగా ఆదేశించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు ఈ నెల 23 నుండి సమ్మెను విరమించి విధులకు హాజరుకావలసిందిగా ఆదేశించారు.

ప్రభుత్వోద్యోగులచే పోలీసు చట్టం ఉల్లంఘన: విజయవాడలో

విజయవాడ, డిసెంబరు 19 : పోలీసు చట్టం 30వ అధికరణకు ఉల్లంఘించినందుకు ఈ రోజు సాయంత్రం ముగ్గురు 35 మంది ప్రభుత్వోద్యోగులకు పోలీసు అధికారులు కస్టడీలోకి తీసుకొని విచారణ చేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం చెల్లించుకు నిరసనగా ఈ రోజు సాయంత్రం ప్రభుత్వోద్యోగులు ప్రదర్శన చేశారు.

ప్రభుత్వోద్యోగుల కార్యాలయం నుండి నినాదాలు చేసుకుంటూ, ప్రభుత్వోద్యోగుల 'పూర్తిగెంపు ప్రారంభించారు. వెంటనే పోలీసులు అడ్డగించి 17 మందిని కస్టడీలోకి తీసుకున్నారు. ముందుగా పర్మిషన్ తీసుకుండా పూర్తిగెంపులు, జరిపారని, పోలీసు చట్టం 30వ అధికరణ క్రింద వీరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విజయవాడ పట్టణంలో అమల్లో ఉంది. ఈ జరిగిన పుల్లంఘించినందుకు పోలీసు అధికారులు ఈ రోజు తీసుకున్నారు.

అనంతరం ప్రభుత్వోద్యోగుల సంఘం కార్యాలయంలో పర్మిషన్ కూడా పెట్టి ప్రభుత్వోద్యోగుల సంఘం కార్యాలయ సభ జరిగింది.

ఈ సమావేశంలో అధ్యక్షులు శ్రీ రమణ్య మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీన సమ్మెలో పాల్గొనబోయే సభ్యులు గానీ సస్పెండ్ అయిన సభ్యులు గానీ ఎవరూ పనిచేయకూడదని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉద్యోగులు ఎవరూ పనిచేయకుండా సమ్మెను విజయవంతం చేయాలని తీర్మానాలు చేసి వెళ్లి పోవటం మన అమరుల్ల అని అంటుకుంటుందని, అందుకని సభకు వచ్చిన సమయం మరల పూర్తిగెంపు జరిపి నాయకులను విడిపించుకోవాలని పట్టుపట్టారు. దీని ఫలితంగా అధ్యక్షులు అంగీకరించటంలో అందరు ఏకగ్రీవంగా పూర్తిగెంపు జరిపారు. పోలీసులు పూర్తిగెంపు పాటించడం వల్లనే అయినా ఉద్యోగులు తమకంటే ముందుకు సాగి పూర్తిగెంపు నిర్వహించారు. పోలీసు అధికారులు మరో ముగ్గురు 20 మందిని కస్టడీలోకి తీసుకొని తరువాత విడిచిపెశారు.

సభలో శ్రీయుతులు రాజప్ప, వి. సత్యనారాయణ, కె. వెంకటేశ్వరరావు, ఎం. వి. ఎస్. ప్రసంగించారు.

రెండవ పర్యాయం కస్టడీలోకి తీసుకున్నవారిని కూడా విడుదల చేసిన తరువాత సంఘ నాయకులు కొందరు మరల సమావేశమయి చర్చలు జరిపారు.

ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తులు చేసినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల న్యాయమైన కోర్కెలపట్ల అశ్రద్ధ వహిస్తున్నారని ఆందోళన్ల యా కోర్కెలు సాధించుకోడానికు నిరసనోద్యమం సాగించవలసిన కోర్కెలు తీర్మానం చేశారు.

కార్మికోద్యమాన్ని నాశనం చేసే ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ పోలీసు చర్యను తీవ్రముగా ఖండిస్తూ తీర్మానం చేశారు.

శ్రీ జాన్ మెక్కీన్ ఆస్ట్రేలియ ప్రధానిగా ప్రమాణస్వీకారం

కాన్‌బెర్రా, డిసెంబర్ 19—ఆస్ట్రేలియా కంట్రీ పార్టీ నాయకుడు శ్రీ జాన్ మెక్కీన్ నేడు ఆస్ట్రేలియా 19 వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు.

18 వ ప్రధాని అయిన శ్రీ హోల్ట్ సమీపంలో మునిగిపోయిన 50 గంటల తర్వాత గవర్నర్ జనరల్ లార్డ్ కాసి శ్రీ మెక్కీన్ చేత ప్రధానిగా ప్రమాణం చేయించారు.

రేపు జరిగే ఉత్సవంలో ఫెడరల్ మంత్రివర్గంలోని మిగిలిన 25 మంది సభ్యులతో లార్డ్ కాసి ప్రమాణం చేయిస్తారు. శ్రీ మెక్కీన్ దేశ ప్రధానిగా నేడు రేడియో లోను, టెలివిజన్‌లోను జాతినుద్దేశించి తొలి సారిగా ప్రసంగం చేస్తారు.

టక్సాసి, అరిజోనా, డిశంబరు 19 : ఫాంటమ్ జెట్ విమానం ఒకటి విన్న ఇక్కడ సూపర్‌హార్డ్ టోల్ కూలిపోయింది. తొలి వార్తలు ప్రకారం ఎలుడుగురు మరణించారని అధికారులు తెలిపారు.

శ్రీకంఠన్ నాయర్‌పై హక్కుల తీర్మానం ఉపసంహరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: శ్రీ శ్రీకంఠన్ నాయర్ (ఆర్. ఎస్. పి)పై శ్రీ మధు లిమాయే (ఎస్. ఎస్.పి) నిన్న లోకసభలో లేవదీసిన హక్కుల తీర్మానం నేడు ఉపసంహరించుకోబడింది.

శ్రీ లిమాయే నేడు సభలో ఈ తీర్మానాన్ని గురించి ఒత్తిడి చేయలేదు, ఈ తీర్మానం ఉద్రిక్తతను పెంచడానికి కాని, ఉత్తరాది, దక్షిణాది, తూర్పు, పడమర అన్నసమస్యలను గురించి ప్రస్తావించడానికిగాని ఉద్దేశింపబడినది కాదని, మనమంతా భారతీయులమని, సమస్యలను గురించి చర్చించేటప్పుడు దీనిని మనం ప్రధానంగా గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు.

నిన్న లిమాయే హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు ద్రవిడ మున్నేట్ర కజగం, అతివాద కమ్యూనిస్టు సభ్యులు మాట్లాడుతూ, శ్రీ నాయర్ దక్షిణాదికి చెందినవారు కనుక ఈ తీర్మానం లేబడిందని అన్నారు.

సభాపతి శ్రీ సంజీవరెడ్డి నేడు సభలో మాట్లాడుతూ, ఈ హక్కుల తీర్మానాన్ని గురించి ఇక చర్చించవలసిన అవసరం లేదని, ఇది సంతోషకరమైన సవిధానం సమాప్తమైనదని అన్నారు.

హర్యానాలో మే నెలలో ఎన్నికలు

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు లోకసభలో శ్రీ హరదయాల్ దేవగుణ ప్రశ్నకు వ్రాత మూలకంగా సమాధానమిస్తూ, వచ్చే మేనెలలో హర్యానాలో మధ్యంతర ఎన్నికలు సంభవమని చెప్పారు.

ఎన్నికల సంఘం రాష్ట్రంలోని 81 శాసనసభ నియోజకవర్గాలలోను వోటర్ జాబితాల పునఃపరిశీలనకు ఏర్పాట్లు చేసిందని, జనవరి 1 నాటికి ఇది పూర్తి అవుతుందని ఆయన చెప్పారు.

చింతలపాడులో అల్లరి మూకపై పోలీసు కాల్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 19: గత ఆదివారం నాడు విజయవాడకు 20 మైళ్ల దూరంలోవున్న కంచికచర్లకు సమీపంలో వున్న చింతలపాడు గ్రామంలో పోలీసు బృందం పై రాళ్ళు రువ్వినందుకు జరిగిన గందరగోళాన్ని అణచివేయడానికి పోలీసులు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు.

గుంపు రాళ్ళు రువ్వడంవల్ల ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఒక హెడ్‌కానిస్టేబుల్, మరికొందరు పోలీసులు గాయపడినట్లు ఇక్కడకు అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది. ఆదివారం నాడు చాలా సంచలనంగా చిలకలపాడులో పెద్ద సంఘటన జరిగినదని, ఆ పిలుపుమేరకు ఒక పోట జరిగిన గొడవ సంఘటనగా అందరు వ్యక్తులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నప్పుడు ఈ సంఘర్షణ జరిగింది.

ఏ. టి. ఐ. విలేఖరి ఇలా తెలుపుతున్నాడు: చింతలపాడు గ్రామంలో పోలీసు బృందంపై రాళ్ళు రువ్విన గుంపును చెదరగొట్టడంకు పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు. రాళ్ళు రువ్విన సంఘటనలో గాయపడిన ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ సహా అయిదుగురు పోలీసులను ఆసుపత్రిలో చేర్చారు.

ఒక స్త్రీ చేసిన ఫిర్యాదుపై ఒక యువకుని ప్రశ్నించడానికి సబ్ ఇన్‌స్పెక్టర్ పిలిపించినప్పుడు ఈ గొడవ జరిగింది. ఆ యువకుని ఇన్‌స్పెక్టర్ ప్రశ్నిస్తున్నప్పుడు కొందరు వ్యక్తులు వచ్చి అభ్యంతరం చెప్పారు.

ఆ తర్వాత వారు పోలీసులపై రాళ్ళు రువ్వారు. దానిపై పోలీసులు లాఠీఛార్జ చేశారు. అది విఫలమైనందున సబ్ ఇన్‌స్పెక్టర్ కాల్పులకు ఉత్తర్వు చేశారు. నాలుగు రౌండ్ల కాల్పులు జరపగా గుంపు చెదరిపోయారు. ఆ గ్రామానికి అదనపు పోలీసు బలాన్ని పంపడం జరిగింది.

—:o:—

యు.పి. ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం

విధాన పరిషత్ ఆమోదం

లక్నో, డిసెంబరు 19 : సంయుక్త విధాయక దళ్ ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ కాంగ్రెస్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఉత్తర ప్రదేశ్ విధాన పరిషత్ నేడు ఆమోదించింది.

మాజీ ఆర్థిక మంత్రి శ్రీ కైలాష్ ప్రకాష్ (కాం) పేరిట ప్రతిపాదితమైన ఈ తీర్మానం వోటు వోటుతో ఆమోదించబడింది.

(యు. ఎన్. ఐ).

జోనును చట్టం సవరించేందుకు ముందు సుప్రీం కోర్టు నిర్ణయంకోసం ప్రభుత్వం వేచి వున్నదని శ్రీ పాథి పేర్కొన్నారు.



చైనాచే ఖండాంతర రాకెట్ల తయారీ

రాజ్యసభలో స్వరణ్‌సింగ్ ప్రకటన: అయితే భారత్‌కు ఆందోళన అవసరం లేదని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

చైనా మధ్యరకం ఖండాంతర క్షిపణులను తయారు చేసిందని, 1972 లోగా ఖండాంతర రాకెట్లను తయారుచేయగలదని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఈ ప్రకటన పెక్కుమంది సభ్యులకు ఆందోళన కలిగించింది. దీనికి ప్రతిగా భారత్ అణుబాంబును ఎదుకు తయారుచేయకూడదని ఒక సభ్యుడు ప్రశ్నించగా, చైనీస్ ముప్పుకు వ్యతిరేకంగా అణ్వస్త్ర కవచాన్ని భారత్ కోరుతుందా అని మరొక సభ్యుడు ప్రశ్నించారు.

శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ సామూహిక విధ్వంసానికి దారితీసే క్షిపణులు అణ్వస్త్రాలనుంచి వాస్తవమైన రక్షణ ఏదీ లేదని, ఈ విషయంలో ప్రపంచప్రజల మధ్య విభిన్నాభిప్రాయాలు కలవని అన్నారు.

"అణ్వస్త్రకవచం" ద్వారా రక్షణను పొంది ఏర్పడుతుందన్నది భ్రాంతి మాత్రమేనని, భారత్ అలాంటి రకమైన అస్త్రాలతో చేరడం శ్రేయస్కరమూకాదు, వివేకయుతమూకాదని ఆయన అన్నారు.

అణ్వస్త్రాలు మనపై అన్నిరంగాలలోను భారత్ అభివృద్ధి చెందుతున్నదని, శాంతియుత ప్రయోజనాలకు తప్ప ఇతరత్రా అణుశక్తిని వినియోగించరాదన్నది భారత విధానమని ఆయన పేర్కొన్నారు.

"ఏ దేశంకాని భారతదేశ వినాశం చేయాలనే తలంపుతో వున్నట్లు అవసరమైన వ్యూహాలు మనం కల్పించుకోవద్దు. భారత్ విధ్వంసం చేయడానికి కార్యక్రమం రూపొందించే ఏ దేశంకూడా మనదాడు. మనం కొంత ఆత్మవిశ్వాసాన్ని కలిగివుండాలి" అని ఆయన అన్నారు.

శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రశ్నకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, అణ్వస్త్రాలను వెనుకనిసోగల మధ్యరకం రాకెట్లను చైనా పెద్దఎత్తున చేస్తున్నదన్నారు.

ఏ దేశమైనా అణ్వస్త్రాలు వినియోగించినట్లయితే సంపూర్ణమైన అణు యుద్ధానికి నాంది పలికినట్లు కాగలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నదని, అటువంటి దుస్సంఘటన జరగకుండా నివారించడానికి ప్రభుత్వం తాను చేయగలిగిన కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.

చైనా అభివృద్ధిచేసిన మధ్యరకం మిసైల్ 500 నుంచి 1000 మైళ్ళవరకు పోగల శక్తి కలిగివుండాలని, అటువంటి శక్తిగల క్షిపణులను భారత్ తయారు చేయగలిగినదీ లేనిదీ తాను చెప్పలేనని రక్షణమంత్రి అన్నారు.

అంతకుముందు శ్రీ మాథుర్ మాట్లాడుతూ భారత్ పూర్తిగా సంప్రదాయసిద్ధమైన ఆయుధాలతో సాధారణంగా చైనా చైనావారి మధ్యరకం మిసైళ్లనుంచి భద్రతకు చేకూరిన ఏ సందర్భంలోనూ ఇస్తారని ప్రశ్నించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే వినియోగించవలసిన ఈ విధానాన్ని భారత్ కొనసాగిస్తూ, సంపూర్ణ నిరాయుధీకరణపై ప్రపంచం పురోగమించేందుకు వీలుగా అణ్వస్త్రాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడానికి అంతర్జాతీయ సంస్థలతో భారత్ కృషి చేస్తున్నదని అన్నారు.

చైనా అణ్వస్త్ర మొత్తంనుంచి రక్షించుకునేందుకు వీలుగా "అణ్వస్త్రకవచాన్ని కల్పించే బృందాన్ని మనైనా భారత్ ఇతర దేశాలతో కుదుర్చుకుంటుందా? అని శ్రీ ఆర్. ఎ. పార్థసారథి ప్రశ్నించారు.

శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ లోగడ ఈ విషయాన్ని గురించి వివరంగా చర్చించడిందని, అణ్వస్త్రహామాలపై ఆధారపడడం కష్టమని లోగడ ఏకగ్రీవమైన అభిప్రాయానికి రావడం జరిగిందని చెప్పారు. అది గొరవ ప్రదమూ కాదు, సరిపడినది కాదని, కొంత నమ్మి లభించిన కారణంగా మనకు భద్రత ఏర్పడిందని భావించడం భ్రాంతిమాత్రమేనని, గౌరవనీయుడైన సభ్యుడు సూచించినట్లుగా రక్షణ బృందాలలో చేరడం మనకు అవసరమూ కాదు, భద్రమూ కాదు, వివేకయుతమూ కాదు అయిన అన్నారు.

ఎన్నికల శాసనాలలో మార్పుల సమస్య

ఎన్నికల సంఘం పరిశీలనలో వున్నట్టు లోక్‌సభలో న్యాయశాఖామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : పార్లమెంటుకు, రాష్ట్రాల శాసన సభలకు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికల శాసనాలలో కొన్ని మార్పులు, సంస్కరణలు, రుసుకొని వచ్చే పథకం ఎన్నికల సంఘం పరిశీలిస్తున్నది.

న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు లోకసభలో శ్రీ ఆర్. కె. అలియన్ ప్రశ్నకు సమాధానంగా ఈ సమాచారాన్ని తెలియజేస్తూ, నాల్గవ సార్వత్రిక ఎన్నికలపై ఎన్నికల సంఘం నివేదిక మొదటి భాగం ఇటీవల అయిన తర్వాత ఈ వివరాలు రూపొందించడం జరుగుతుందన్నారు.

శ్రీమతి సుశీలా రోహటగి మాట్లాడుతూ ఎన్నికల శాసనంలో తమకనే వచ్చే సంస్కరణ అయినా శాసన సభలలో పార్టీ మార్పు నలిని నిర్మూలించడానికి కోరవలసిందిగా మూడింపడానికి ఉద్దేశింపబడుతుందా అని ప్రశ్నించారు.

లోకసభ ఇటీవల ఒక అధికార తీర్మానం ద్వారా సిఫార్సు చేసిన విధంగా ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.

శ్రీ బస్తీ ఘుమంగ మహమ్మదీ మాట్లాడుతూ జమ్మూ, కాశ్మీర్‌లోగల ఎన్నికలలో ప్రస్తుత అభ్యర్థులు 143 మంది నామినేషన్ పత్రాలు లోపభూయిష్టమైన ఆక్రమచర్యను గురించి ప్రస్తావించారు.

ఇది చాల తీవ్రమైన విషయమని తెలియజేస్తూ, సంపూర్ణ నిరాయుధీకరణపై ప్రపంచం పురోగమించేందుకు వీలుగా అణ్వస్త్రాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడానికి అంతర్జాతీయ సంస్థలతో భారత్ కృషి చేస్తున్నదని అన్నారు.

శ్రీ మీనన్ సమాధానమిస్తూ, జమ్మూ, కాశ్మీర్‌లో తప్ప మిగిలిన చోట్ల ఎక్కడా రిటర్నింగ్ ఆఫీసర్లు ఆక్రమణ పద్ధతులను గురించి ఆరోపణలు రాలేదన్నారు. దీనికి హైకోర్టులో పిటిషన్ వేయడమే మార్గమని, జమ్మూ కాశ్మీర్ హైకోర్టులో చాలా ఎన్నికల పిటిషన్లు విచారణలో కలవని చెప్పారు.

శాసన సభ్యుల అయిదేండ్ల కాలపరిమితిలో మార్పు చేసే ప్రతిపాదన ఏదీ లేదని శ్రీ వి. కుందుకు అయిన తెలిపారు.

చాల మంది అభ్యర్థులు అనుమతించబడిన ఎన్నికల ఖర్చు పరిమితికి మించి ఎక్కువ ఖర్చు పెట్టినట్టు అయిన అంగీకరిస్తూ, దీనిని అరికట్టడానికి సభ్యులు ఏవైనా నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే పార్టీ నియమమని అన్నారు.

—:o:—

యు. పి. ప్రతిపక్షానికి ముఖ్యమంత్రి సవాల్

లక్నో, డిసెంబర్ 19 : తన ప్రభుత్వం మెజారిటీని పరీక్షించేందుకు అవిశ్వాస తీర్మానాన్ని పోటీచేసేందుకు ప్రతిపాదించవలసిందిగా రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు సవాలు చేశారు.

ప్రతిపక్షాలు అలాంటి తీర్మానం తీసుకురానిపక్షంలో, ప్రభుత్వానికి విశ్వాస ప్రకటనను కోరుతుందని, ఈ విషయాన్ని వెంటనే ఒక తీర్మానాన్ని తాను సభాపతికి పంపగలనని ఆయన చెప్పారు.

రణేన్ సేన్ అరెస్టు

లోక్‌సభలో రభస: చర్చకు సభాపతి నిరాకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 : పశ్చిమ బెంగాల్లో అతివాద కమ్యూనిస్టు సభ్యుడు రణేన్ సేన్ నిన్న అరెస్టు అయినాడని లోకసభలో సభాపతి లాంచన ప్రాయంగా ప్రకటించగానే కమ్యూనిస్టు ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యులు తమ తీవ్ర నిరసనను తెలియచేశారు.

పశ్చిమ బెంగాల్‌లో పోలీసులు మితిమీరి వ్యవహరిస్తున్నారని కలకత్తాలోనే ఏడు వేల మందిని అరెస్టు చేశారని శ్రీ ఆనంద నంబియార్ (అతివాద కమ్యూనిస్టు) అన్నారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్తా, శ్రీ జ్యోతిర్మయీ బాసు, శ్రీ వి. కృష్ణమూర్తి తమ అభ్యంతరాలను తెలియచెప్పడానికి ఉద్యుక్తులయినారు.

తన నియోజకవర్గంలోని ప్రజలపై లాఠీ చార్జి వంటి అణచివేత చర్యలు తీసుకున్నారని మహ్మద్ ఇస్మాయిల్ (అ. క.) చెప్పారు.

పశ్చిమ బెంగాల్ పరిణామాలపై దేశీయాంగ మంత్రి ప్రకటన చేయాలని, సమగ్రమైన చర్చ జరుగాలని ఆయన కోరారు.

చర్చకు సభ్యులను అనుమతించనని సభాపతి చెప్పగా సభ్యుడిని అమర్యాదగా నూసినప్పుడు ఇంకే విధంగా తమ సాధక బాధకాలనవ్యక్తపరచాలని కమ్యూనిస్టు సభ్యులు ప్రశ్నించారు.

అరెస్టుకు సభ్యులు చర్చించదలిస్తే వారు తమకు వ్రాయాలని, వీరు చేయవలసింది తాము నిర్ణయించగలమని సభాపతి అన్నారు. ఒక పద్ధతి ఉండాలని, సభ్యులు ఏదేదో దానిని చెప్పడాని తాము వాంఛించమని కూడా ఆయన అన్నారు.

సభ్యులు దానిని ప్రస్తావించదలిస్తే కొంత సమాచారం సేకరించవలసిందిగా ప్రభుత్వాన్ని తాను కోరగలనని సభాపతి అన్నారు.

రాజ్యసభలో కమ్యూనిస్టుల గగ్గోలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19—ఐక్య సంఘటన వారి శాసనోల్లంఘనోద్యమంవల్ల రాజీముఖ్య మంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ అరెస్టు విడుదలవల్ల పశ్చిమబెంగాల్‌లోసమాత్పన్నమైన అసాధారణ పరిస్థితిని చర్చించాలని ప్రభుత్వం ప్రకటన చేయాలని మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా నేడు రాజ్యసభలో కోరారు.

ముగ్గురుమ్మడిగా అరెస్టులు సాగుతున్నాయని పోలీసు లాకప్పులలో ప్రజలను కొడ్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ఉత్తర్వులనుసరించి ఇదంతా కేంద్ర రిజర్వు పోలీసువారు చేస్తున్నారని ఆయన అన్నారు.

బాలల పట్ల అమానుషంగా వ్యవహరించడం జరుగుతున్నదని శ్రీ నిరేన్‌ఘోష్ (అ. క.) అన్నారు.

పరిస్థితిపై చర్చ జరుగాలని శ్రీ చిట్టిబాబు, శ్రీ రాజనారాయణ్‌లు కూడా కోరారు.

చర్చ జరుపాలా లేదా అన్న విషయమై రేపు తమ నిర్ణయం తెలియ చేయగలమని సభాధ్యక్షులు శ్రీ వి. వి. గిరి చెప్పారు.

—:o:—

మద్రాసులో హిందీ వ్యతిరేక ఆందోళనలు

మద్రాసు, డిసెంబర్ 19 : మద్రాసు గోలు కొయంబటూరు, విశాఖపట్నం విద్యార్థులు నేడు పెద్దసంఖ్యలో హిందీ వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

2 వేలమంది పచ్చయప్పాకాలేజి విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు.

ఎగ్మూర్ రైల్వేస్టేషన్‌లో హిందీ బోర్డులకు తారుపూశారు.

నగరంలో హిందీ గట్టి బొమ్మలను పెట్రోలుతో మాడ తగులబెట్టారు. తమిళ ప్రాంత దేశభక్తిధారధన కావాలని ఆరా గా జరిగే వేరే తమిళనాడు ఏర్పడగలదని వారు తీర్మానించారు.

రాష్ట్ర వ్యాప్తంగా యీనెల 25 నుండి ప్రదర్శనలు ఆందోళనలు హిందీ వ్యతిరేకం ప్రారంభమవుతాయని విద్యార్థి నాయకులు ప్రకటించారు.

—:o:—

అజయ్ ముఖర్జీ విడుదల

కలకత్తా, డిసెంబర్ 19 : విన్న శాసనోల్లంఘన కారణంగా అరెస్టు కాబడినప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీని గత రాత్రి విడుదలచేశారు.

A M I E Section, B.
Civil & Mechanical.
డిసెంబరు సెషన్ 1967-68

సివిల్ ఇంజినీరింగ్ కాలేజి
పి. బి. 33, నుంచిరిట్టం (ఎ.పి.)
స్థాపితం & రిజిస్టర్డ్: 1955
పూర్తికాలం పనిచేసే ప్రవీణులైన అధ్యాపకులతో పూర్తి దినము కోచింగు ఇవ్వబడును. పూర్తి ఉపకరణాల శాలను—నూటికి 50. వర్క్‌షాపు—లేబరేటరీ మరియు సర్వే ఇన్స్ట్రుమెంట్స్ కొనబడినంత వసతి యేర్పాట్లు. పూర్తి కోర్సు పదినెలలో పూర్తిచేయబడును. హాస్టల్ వసతి గలదు—సంస్థ ప్రాస్పెక్టస్‌నకు దరఖాస్తు పారమునకు 50 పైసలు మ.పి.బి. తో ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు చేయగోరడమైనది.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షాహా రోడ్, బొంబాయి—1.
మద్రాస్/పోర్ట్ బ్లయర్
m.v. 'అండమాన్స్'
పై నౌక ప్రయాణికులతో పోర్టుబ్లయర్ వెళ్లండి 20-12-67 తేదీ ఉ. 7 గం. మద్రాస్ చేరుకొనును. నౌక రేవు చేరగనే వెంటనే ప్రయాణికులు నౌకనుండి దిగవలసియుండురు. పోర్టు బ్లయర్‌కు వెళ్లగోరు ప్రయాణికులకు, నౌక మద్రాసు చేరకముందు టికెట్లు ఇవ్వబడును. వివరములకు ఏజెంట్లు:
కె.పి.పి. షేక్ మహమ్మద్ రవుథర్ & కో. 41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1. ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA' (5 Lines)

పోలీసు వోయింది
లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956 లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం ప్రకారం స్థాపించబడినది) ఇండియన్ మ్యూచువల్ అసోసియేషన్ లిమిటెడ్ కంపెనీకి శ్రీ ముత్యాల కృష్ణారావు పేరుపై జారీచేయబడిన 93964228 నెంబరుగల పోలీసు పోయినట్లు నోటీసు పబ్లిషు చేయబడినది, యీ ప్రకటన తేదీ లగాయతు ఒక నెలరోజుల యిట్టి ఆక్షేపణలు దాఖలు కనబడుటలు, దూష్లికేటు పాలసీ జారీచేయబడును. ఎం. రామారావు, డివిజనల్ మేనేజరు, మచిలీపట్నం నోట్: 18-12-67.

రామదుర్గం గ్రామ పంచాయతి
వేలం ప్రకటన
ఆలూరు తాలూకా రామదుర్గం గ్రామపంచాయతికి సంబంధించిన "5. H. P. ఎలక్ట్రికల్ మోటారు (క్రామ్‌టన్ మేడ్) 3"×3" D. P. F. పంపు మరియు సుమారు 100 అడుగుల 3" పైపులు 26-12-67న గ్రామ పంచాయతీ ఆఫీసు భవనమున సాయంత్రము 4 గంటలకు, పువ్వుది పువ్వుట్లు పువ్వుచోట వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచినవారు రు. 100/-లు డిపాజిట్ కట్టవలయును. వేలంలో నెగ్గిన వారు 2 రోజుల లోపల మొత్తం కట్టి సామానులు తీసుకొనవలయును. వేలం సక్రమముగా లేదని భావించినచోట సర్పంచ్‌గారు తగిన చేయుదురు. సర్వాధికారములు సర్పంచ్‌గారికి వున్నవి. ఇతర వివరములు వలయుగోరువారు పంచాయితీ ఆఫీసునందు అడుగనవచ్చి సర్పంచ్‌గారిని అడిగి తెలుసుకొనగోరేదను.
ఆలూరు తా. కర్నూలుజిల్లా. ప్రెసిడెంట్, రామదుర్గం పంచాయతి.

మందులు
వేళ్లో వారి
నాడీపట్ల రసాయనం
గర్భిణి స్త్రీలకు కల్గు వాంతులను సులభపద్ధతిలో పోగొట్టును.
అన్ని మందుల షాపులలో దొరకును.
ఇండియన్ డ్రగ్ కో., విజయవాడ—2
సీ. రామా జనరల్ స్టోర్సు, (ఏజన్సీస్) విజయవాడ—1, సికింద్రాబాద్—3.

ఏజెంట్లు కావలెను
రు. 2667/- లు 3 వ్యక్తి దరఖాస్తుల్ పోర్టబుల్ "Fsko" ట్రాన్సిస్టర్ అమ్మటకు యేజెంట్లు కావలెను. సెట్టు ఒకటికి కమిషన్ రు. 85/- తేలిక వాయిదాల చెల్లింపు సౌకర్యతినకాంపిలే సెట్టు సంబంధమును, ఇంగ్లీషులో దరఖాస్తు చేయండి. Mulk Rai Loomba (H—22) Urdu Bazar, Delhi-6

పేరుమార్పు ప్రకటన
"కె. రోశిపాయుడు కుమారుడు, వయస్సు 19 సం. II బి.ఎస్.సి. చదువుతూ, పేలూరు గ్రామము మరియు పోస్టు, నాగలాపురం పోలీసు స్టేషను (వయా) నాగలాపురం సత్యవేడు తాలూకా, చిత్తూరు జిల్లా ఆంధ్ర (ప్రదేశ్) నివాసముగాకలిగి యున్న 'కె. ప్రభాకరుడు' అను నా ప్రస్తుత పేరును 'కె. ప్రభాకర్'గా మార్చుకొనువున్నానని తెలియపరచడమైనది. కె. ప్రభాకరుడు.

వాయిదా చెల్లింపు పద్ధతిలో ట్రాన్సిస్టర్లు
నెలకు రు. 30/-
సులభపద్ధతిలో "నేషనల్ పోర్టబుల్ వాల్వ్ ఆండ్, ఆల్ వేవ్ల్డ్ ట్రాన్సిస్టర్ పొందండి. దీనికి పగటి పూట ప్లగ్గు కుపెట్టి కూడా వుండగలదు
Jagson Agencies | APM 88 P.B. 1212, Delhi—6.

సిటీసివిల్ కోర్టు - మద్రాసు
O. S. No. 1109/65
గోల్డెన్ బ్రిక్స్ అండ్ టైల్స్ కంపెనీ పార్టనర్స్ —వాది.
శ్రీ ఆదిశేషు టంబర్ డిపోట్ నోటీ ప్రోప్రయిటర్ —ప్రతివాది.
పైన తెలుపబడినదావా, రూ. 2,148-87 వసూలు చేయుటకుగాను 21-12-67వ తేదీన VI అసిస్టెంటు జడ్జీముందు హాజరు పరుచబడును. వి. రామచంద్రన్, న్యాయవాది.

పశువులపారం, లాం, గుంటూరు
పశువుల వేలం నోటీసు
పశువుల పారం, లాం నకు చెందిన 12 ముర్రాజాతి గేదెలు 6 ముర్రాజాతి దూడలు 1 బంగోలు ఎడ్లు తే. 24-12-67 (అదివారం)న 11 గం. లకు లాం ఫారంలో బహిరంగముగా అమ్మబడును. పిల్లలు లేని వారు రు. 100, ధరావత్తు చెల్లించవలయును. వేలములో గెలిచినవారు పెట్టు పూర్తి మొత్తమును 25% సేల్సుటాక్సుతో పాటు వెంటనే చెల్లించవలయును. వేలము షరతులు, పశువుల వివరములు ఫారం ఆఫీసు పనివేళలు వేళలో తెలుసుకొనవచ్చును.
ఎం. రామారావు, మేనేజర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు
నెం. T 9/కొటేషన్లు/574-12-67
నీలువేయబడిన కొటేషన్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్ (R & B) హెడ్‌క్వార్టర్స్ సర్కిలు, కైరతాబాద్, హైదరాబాదు కార్యాలయమునందు, పేరుపొందిన పంపిణీదారులనుండి, సివిల్ ఇంజినీరింగ్ కట్టడములకు ఇటుకలు, సున్నాలు, రాయిగైరాలు, హైదరాబాదు, కరీంనగర్ జంటనగరములలో ప్రాంతమునందైనను సప్లయి చేయుటకు కొటేషన్లు 5-1-68 తేదీన స్వీకరింపబడును.
పైన చెప్పినటువంటి ఇటుకలు, సున్నము, రాయి గైరాలయొక్క క్వాలిటీ మార్కులు I.S.I. M.D.S.S. మరి యే యితర చెప్పబడినటువంటి స్పెసిఫికేషనులకు బద్ధమై యుండవలెను. పూర్తి వివరములు తెలుపు పట్టిక/స్పెసిఫికేషన్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్ (R & B) హెడ్ క్వార్టర్సు సర్కిలు, కైరతాబాద్, హైదరాబాద్—4 వారి కార్యాలయమునందు ఆఫీసు పనివేళల వేళలో తేది 20-12-67 నుండి 4-1-68 వరకు ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటునకు రు. 10/- (పది రూపాయలు మాత్రము) చలానాద్వారా కట్టి పొందవచ్చును. (ఈ సొమ్ము యెట్టి పరిస్థితిలో నయినను తిరిగి యివ్వబడదు.)
పైన పేర్కొన్న స్పెసిఫికేషను ప్రతులను పరీక్షించుటకు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (R&B) హైదరాబాదు బిల్డింగ్స్ డివిజను, హైదరాబాదు వారి పేరిట 'U-Remittance PWD — Remittances III — Other Remittances—in favour of Executive Engineer Hyderabad — Building Division, Hyderabad' హెడుకు జమకట్టి, చలానా దానిని సూపరింటెండింగ్ ఇంజినీర్ (R&B) కార్యాలయములో దాఖలు చేయవలెను. పంపిణీదారు చేయుబడ్డ టెండరు మొదటి ఆరువేలు ఆపైన జూన్ 68 చివరి వరకు విలువకలిగి యుండవలెను.
(వై. పద్మనాభమ్), సూపరింటెండింగ్ ఇంజినీర్ (R & B) హెడ్‌క్వార్టర్స్ సర్కిలు, హైదరాబాద్—4.

A M I E Section, B.
Civil & Mechanical.
డిసెంబరు సెషన్ 1967-68
సివిల్ ఇంజినీరింగ్ కాలేజి
పి. బి. 33, నుంచిరిట్టం (ఎ.పి.)
స్థాపితం & రిజిస్టర్డ్: 1955
పూర్తికాలం పనిచేసే ప్రవీణులైన అధ్యాపకులతో పూర్తి దినము కోచింగు ఇవ్వబడును. పూర్తి ఉపకరణాల శాలను—నూటికి 50. వర్క్‌షాపు—లేబరేటరీ మరియు సర్వే ఇన్స్ట్రుమెంట్స్ కొనబడినంత వసతి యేర్పాట్లు. పూర్తి కోర్సు పదినెలలో పూర్తిచేయబడును. హాస్టల్ వసతి గలదు—సంస్థ ప్రాస్పెక్టస్‌నకు దరఖాస్తు పారమునకు 50 పైసలు మ.పి.బి. తో ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు చేయగోరడమైనది.

విజయవాడ మునిసిపాలిటీ

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము సెక్షన్ 81 క్రింద నోటీసు

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ రిజల్యూషన్ నెం. 796 లో తే. 28-11-67 న ఈ క్రింద వివరించిన విధముగా 1965 ఎ.పి. యం. యోక్టు షెడ్యూల్ II రూల్ 17(2) క్రింద పన్నులు నిర్ణయించినవిధముగా వృత్తిపన్ను లేదు. 1-4-1968 నుండి సంవత్సర పద్ధతిపై గరిష్టరేట్లు విధించుటకు తీర్మానించినది.

వ. నెం.	తరగతి	సంవత్సరఆదాయము	గరిష్ట సంవత్సర పన్ను
1.	రు.30,000 కంటే ఎక్కువ		రు.250-00
2.	రు.26,000 కంటే ఎక్కువ	రు.30,000 కంటే తక్కువ	రు.220-00
3.	రు.24,000 కంటే ఎక్కువ	రు.26,000 కంటే తక్కువ	రు.200-00
4.	రు.22,000 కంటే ఎక్కువ	రు.24,000 కంటే తక్కువ	రు.170-00
5.	రు.20,000 కంటే ఎక్కువ	రు.22,000 కంటే తక్కువ	రు.160-00
6.	రు.18,000 కంటే ఎక్కువ	రు.20,000 కంటే తక్కువ	రు.150-00
7.	రు.16,000 కంటే ఎక్కువ	రు.18,000 కంటే తక్కువ	రు.140-00
8.	రు.14,000 కంటే ఎక్కువ	రు.16,000 కంటే తక్కువ	రు.130-00
9.	రు.12,000 కంటే ఎక్కువ	రు.14,000 కంటే తక్కువ	రు.100-00
10.	రు. 9,600 కంటే ఎక్కువ	రు.12,000 కంటే తక్కువ	రు. 70-00
11.	రు. 7,200 కంటే ఎక్కువ	రు. 9,600 కంటే తక్కువ	రు. 50-00
12.	రు. 6,000 కంటే ఎక్కువ	రు.7,200 కంటే తక్కువ	రు. 30-00
13.	రు. 3,600 కంటే ఎక్కువ	రు. 6,000 కంటే తక్కువ	రు. 16-00
14.	రు. 2,400 కంటే ఎక్కువ	రు. 3,600 కంటే తక్కువ	రు. 8-00
15.	రు. 1,200 కంటే ఎక్కువ	రు. 2,400 కంటే తక్కువ	రు. 4-00

యిందుమూలముగా ప్రజలకు తెలియపరచునూ ఆక్షేపణలు, సూచనలు ఏమైనా యున్నచో ఈ నోటీసు ప్రకటించిన 30 రోజులలోగా మునిసిపల్ స్పెషల్ ఆఫీసరుగారికి తెలియపర్చవలసినదిగా పురజనులను కోరడమైనది. నిర్ణయింపబడిన తేది తరువాత వచ్చిన ఆక్షేపణలు, సూచనలు విచారింపబడవు.
కె. మాధవరావు, స్పెషల్ ఆఫీసరు, విజయవాడ మునిసిపాలిటి.

దక్షిణ మధ్య రైల్వే

స్టోర్సు సప్లయి వారకు టెండరు నోటీసు నెం 31

ఈ క్రిందివానికొరకై సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు వివరములు	కావలసినవాని యొక్క షెడ్యూలు
యస్. 236 పి2. 436. యస్2. యస్ యస్. టి. 186. మొత్తము సొమ్ము : రూ. 360/- తీసుకొనుటకు ఆఖరు తేది:29-1-68	90 అర్. సెక్షను 4 Drg.No. 22111 Adv. కు వాడల్ పైప్ పూర్తి సెట్టు ఫిష్‌ప్లేట్లు, ఫిష్‌బోల్టులు మరియు నట్లు లేకుండా ఇవ్వబోలేదు రైల్ జాయింట్లు- 500 సెట్లు.
యస్. 236. పి5. జి.ఎ. 418. యస్.యస్. టి. 187 మొత్తం సొమ్ము : రు. 1000/- తీసుకొనుటకు ఆఖరుతేది: 29-1-68	యూక్సెపిక్ 1/2 హెచ్. పి. (2.5 క్రా.) హోండిల్ లేకుండా (ఒకవైపు పీడి మరియు రెండవవైపు బెల్ పాయింటెడ్) స్పేర్ మన్ నెం. 1 SS 273/31 ప్రకారము. 5,000 నంబర్లు.
యస్. 236. పి7. 1003. టి. 188 మొత్తం సొమ్ము : రు. 400/- తీసుకొనుటకు ఆఖరుతేది: 29-1-68	స్పెసిమన్ 1 S 737/1955/51-కు 8"×[illegible]" (2.[illegible] M × .219M × 3.175 MM [illegible] అల్యూమినియం షీట్లు 1,500 పౌండ్లు.
యస్. 236. పి7. 1012 టి. 189 మొత్తం సొమ్ము : రు. 400/- తీసుకొనుటకు ఆఖరుతేది: 30-1-68	స్పెసిమన్ నం. 5. 970- EN/1A లేక IRS/M-9.53-కు [illegible]" × 1/2"(10.00mm × 12.7mm బ్రైట్ డ్రాన్ ఫ్లాట్సు. 5,000 పౌండ్లు.
యస్. 236. పి7. 924 టి. 190. మొత్తము సొమ్ము: రూ.10,000/- తీసుకొనుటకు ఆఖరుతేది: 30-1-68	1S స్పెసిమన్. 1458 క్లాస్ II కు బ్రాంజ్ స్క్రాప్ రకండిషన్ మరియు బోరింగ్సును, బ్రాంజ్ యిన్ గాట్సుగా రికండిషన్ చేయుట. 150 మె. టన్.
యస్. 236. పి8. 623(67) టి. 191 మొత్తము సొమ్ము : రు. 500/- తీసుకొనుటకు ఆఖరుతేది: 30-1-68	70" (1905mm పొడవు- 30" (762 mm వెడల్పు-1" (25 mm మందముగల పోపు రబ్బరు పరుపులు కాటన్ కవర్లతో — 70 నంబర్లు.

నోటిఫికేషన్

రంజాన్ సందర్భంగా 1968 జనవరి 2వతేదీ సెలవుగా ప్రకటింపబడినదనున, అతిదీపికరువుపనిని టెండర్లు 1968 జనవరి 3వ తేదీన 15.30 గంటలకు తెరువబడును.

1. 1 నుండి 4 మరియు 6 నెంబర్ల అయిటములకు ఒక్కొక్క సెట్టుకు రూ. 5న్నా, రెండు నెంబరు అయిటములకు రూ7న్నా నగదు రూపేణా కాక పనియార్డరు ద్వారా (చలాను చేయబడు)గాని చెల్లించి యీ క్రింద సంతకము చేసిన వారి ఆఫీసునుండి టెండరు ఫారములు పొందవచ్చును.
2. టెండర్లు ఆఖరుతేది 15-00 గంటలవరకు తీసుకొనబడి, అదేతేది 15-30 గంటలకు తెరువబడును.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్,
సికిందరాబాద్—17.
PBU. 192/67

యు. పి. విధానసభలో ప్రభుత్వ పరాజయం

న్యాయశాఖ మంత్రి ప్రతిపాదన 21 ఓట్లు తేడాతో త్రోసివేత

మంత్రివర్గం రాజీనామాకు కాంగ్రెస్‌సభ్యుల పట్టు: అక్కరలేదని చరణ్ సింగ్ వాదం

లక్నో, డిసెంబరు 18—

ఉత్తరప్రదేశ్ విధానసభలో రాష్ట్ర శాసనసభ (అయోగ్యతల నిరోధం) బిల్లును ప్రతిపాదించిన న్యాయశాఖా మంత్రి శ్రీ శ్యామలాల్ యాదవ్‌కు సభ నేడు అనుకూలని నిరాకరించింది. ప్రభుత్వ తీర్మానానికి వ్యతిరేకంగా 144. అనుకూలంగా 123 ఓట్లు వచ్చాయి.

ఫలితాన్ని ప్రకటించిన వెంటనే కాంగ్రెస్ సభ్యులు బిల్లులు గుద్దుతూ ముఖ్యమంత్రి చరణ్ సింగ్ రాజీనామా యివ్వాలని కేకలు వేశారు.

సంయుక్త విధాయకదళ్ ప్రభుత్వం రాజీనామా యివ్వాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్. ఎన్. బహుగుణ కోరారు.

ఆ తర్వాత సభలో కొంత సేపు గందరగోళం ప్రవర్తిల్లింది. "మేము సర్వర్ పద్ధతులవెల్లి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని కోరతాం అని శ్రీ బహుగుణ అనడం వినిపించింది.

యు. ఎన్. ఐ. వార్తా సంస్థ యిలా తెలియచేస్తున్నది: ప్రభుత్వం తన విధానానికి సంబంధించిన అంశంపై పరాజయం పొందినదని, అధికారంలో ఉండే హక్కును కోల్పోయిందని కాంగ్రెస్ సభ్యులు అన్నారు.

సభాపతి కాంగ్రెస్ సభ్యులతో పాటుకు దిగడంతో, సభలో తమకు న్యాయం జరగక పోతే తాము గవర్నర్‌ను కలుసుకోగలమని శ్రీ బహుగుణ ప్రకటించారు.

ఈ దశలో పెక్కు మంది కాంగ్రెస్‌సభ్యులు లేచి నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం ప్రారంభించారు.

సభాపతి అప్పుడు సభను అరగంటసేపు వాయిదా వేశారు.

అంతకు ముందు శ్రీనివాస్ కిశోర్ (కాం) బిల్లును వ్యతిరేకిస్తూ, 'ప్రజాస్వామ్యానికి, జ్యూరీగానికి విరుద్ధమైనదని ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతి యిచ్చేందుకు సభ సిద్ధంగా లేదని అన్నారు.

గత సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థిత్వాన్ని కాలు చేసే సమయానికి హోంగార్డులశాఖలో పని చేస్తున్న ఒక జనసంఘం ఎం. ఎల్. ఏ.ను రక్షించడానికి ఆర్డినెన్సు జారీ అయిందని ఆయన చెప్పారు. జరిగిన కథల సంబంధి లభ్యమయ్యేలాగున రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపులు యివ్వక పోయినట్లయితే, బిల్లు సభలో ప్రవేశ పెట్టడానికి కాంగ్రెస్ ఎన్నటికీ ప్రతికూలత వ్యక్తం చేసియుండేదికాదని ఆయన అన్నారు.

ఒక పార్టీ అత్తిడికి లోబడి శ్రీ చరణ్‌సింగ్ తమ అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నారని ఆయన ఆరోపించారు.

శ్రీ చరణ్‌సింగ్ సమాధానమిస్తూ, హోంగార్డు శాఖలో పని చేసినంతమాత్రాన ఒక వ్యక్తి ఎం. ఎల్. ఏ. గా అనర్హుడు అనుకోవడం చూసి తమ ఆర్డినెన్సు జారీ చేశామనీ, అది సమర్థనీయమేనని అన్నారు.

గతంలో కేవలం ఒకరిద్దరు వ్యక్తులను రక్షించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంకూడా యిలాంటి పని చేసిందనీ, అవసరమైతే తామీ విషయం సభలో బుజువు చేయగలమనీ ఆయన తెలిపారు.

హైకోర్టు, సుప్రీం కోర్టుల తీర్పుల తర్వాత కూడా అలాంటి ఆర్డినెన్సులు జారీ చేయడానికి సభకు పూర్తి హక్కు కలదని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రతిపక్షం వాయిదాకు శ్రీ బహుగుణ లేచి, బిల్లుపై నోటి వోటు తమకు సంతృప్తి కలిగించలేదని, అందువల్ల తిరిగి వోటింగ్ జరగాలని కోరారు.

శ్రీ గంగా రామతల్వార్ (ఎస్. వి. డి) మాట్లాడుతూ, సభాభవనం వెలుపల శాసన పరిషత్తు ఉప ఎన్నిక వోటింగ్ జరుగుతున్నదని, అందువల్ల సభలో తిరిగి వోటింగ్‌కు సభాపతి అనుమతి యివ్వరాదనీ అన్నారు. సభాపతి ఆ సూచనను తిరస్కరించి చేతులు ఎత్తడం ద్వారా వోటింగ్ జరపడానికి అనుమతి యిచ్చారు.

మొదటిసారి జరిగిన లెక్కింపులో విధాయకులకు మెజారిటి వచ్చింది. దానిలో అసంతృప్తులైన కాంగ్రెస్ సభ్యులు తిరిగిలెక్కింపు జరగాలని కోరగా, తిరిగి లెక్కింపు జరిగింది. అప్పుడు బిల్లును ప్రవేశ పెట్టడానికి అనుకూలంగా 123 వోట్లు, ప్రతికూలంగా 144 వోట్లు వచ్చాయి.

శాసన పరిషత్తుకు, జరిగిన ఉప ఎన్నికలో విధాయకులకు అభ్యర్థిని తమ అభ్యర్థి పోటీ దాదని ఒక కాంగ్రెస్ సభ్యుడు వార్తనొనిరాగా, సభ తిరిగి సాయంత్రం అయిదు గంటల వరకు వాయిదా పడింది.

బిల్లును ప్రవేశ పెట్టడానికి సభ అనుమతి నిరాకరించిన తరువాత ముఖ్యమంత్రి రాజీనామా యివ్వాలని కోరిన కాంగ్రెస్‌సభ్యులు తమ కోరికను పునరుద్ఘాటించారు.

అయితే బిల్లులో ప్రభుత్వ సిఫారసులకు సంబంధించిన అంశమేమీ లేనందున రాజీనామా కోరవలసిన అవసరమేమీ లేదని ముఖ్యమంత్రి అన్నారు.

అప్పుడు ముఖ్యమంత్రి అభ్యర్థనపై సభాపతి సభను వాయిదా వేశారు.

చరణ్‌సింగ్‌పై కాంగ్రెస్ అభిశంసన

'పార్లమెంటరీ వ్యవస్థలోని అత్యుత్తమైన సంప్రదాయాలను పాటించడంకు ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌సంతకాలు చేస్తూ, ఉత్తరప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ పార్టి నేడిక్కడ అత్యవసర సమావేశంలో తీర్మానం చేసింది.

ఈ విషయంలో అవసరమైన చర్యలు గైకొనడానికి, గవర్నర్‌కు కలుసుకొనడానికి సమావేశం శ్రీ సి. బి. గుప్తాకు అధికార నిచ్చింది.

పి. టి. ఐ. వార్తా సంస్థ యిలా తెలియచేస్తున్నది: విధాన సభలో నేడు కాంగ్రెస్ సభ్యులు విధాయకులతో మంత్రి పర్వార్థి రాజీనామా చేయాలని కోరుతూ కేకలు వేసేటప్పుడు సభలో ప్రశాంతతను పునరుద్ధరించడానికి సభాపతి పదేపదే విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేక పోయింది.

ముఖ్యమంత్రి కొన్ని ప్రకటనలను చేయనున్నారని సభాపతి అనగా వారు తిరిగి తమ స్థానాల్లో కూర్చున్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సభ్యుల ప్రవర్తనపట్ల తీర్మాన తమ ప్రకటన చేయడానికి యిష్టపడడం లేదని అన్నారు. సభను వాయిదా వేయాలని, నేడు సభలో సమర్పించవలసి ఉన్న అనుబంధ బడ్జెట్‌ను రేపు సమర్పించాలని ఆయన చెప్పారు.

దానితో కాంగ్రెస్ సభ్యులు తిరిగి కేకలు వేస్తూ, మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరారు.

సభాపతి ఆ తర్వాత సభను వాయిదా వేశారు.

విధాయక్‌దళ్ సమావేశం

నేడు తనకు ఎదురైన రెండు అపజయాల దృష్ట్యా పరిస్థితిని అంచనా వేయడానికి విధాయకదళ్ శాసనసభ పార్టీ నేడిక్కడ అత్యవసరంగా సమావేశం జరిపింది. ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఒకసారి జరిగిన వోటింగ్‌లో కలిగిన పరాజయం ప్రభుత్వ పరాజయం కాజాలదని, అందువల్ల రాజీనామా చేసే 'ప్రశ్న ఉదయించదనీ' అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం సమావేశం గట్టిగా అభిప్రాయపడింది.

అకస్మాత్తు వోటింగులో వోడిపోయిన ప్రభుత్వం రాజీనామా చేయని సందర్భాలను ప్రస్తావించి, ఈ సందర్భంగా వారు బ్రిటిష్ పార్లమెంటులోని సందర్భాలను, లోక సభలో సందర్భాలను వారు పేర్కొన్నారు.

శాసనపరిషత్‌లో అనుబంధ బడ్జెట్ సమర్పణ వాయిదా

ఎగువ సభలో బిల్లు ప్రతిపాదనకు అనుకూల సంపాదించడంలో ప్రభుత్వం విఫలమైనందుగా, విధానసభలో అనుబంధబడ్జెట్ ప్రతిపాదన వాయిదా వేయడం జరిగింది.

పరిషత్ శీతాకాల సమావేశం నేడే ప్రారంభమైనది.

బడ్జెట్ ప్రతిపాదన వాయిదా నేపథ్యాలని ప్రభుత్వం నిర్ణయించడానికి పూర్వం సభ్యుల బల్లంపై ఉంచబడిన బడ్జెట్ ప్రతులను ఉపసంహరించవలసి వచ్చింది.

అనుబంధ బడ్జెట్ ప్రతిపాదనకు ప్రభుత్వానికి గల యోగ్యతా అర్హతలను గురించి సభలో తరగలు చెప్పినారు. సంపదలరం, కార్మికమంత్రి శ్రీ ప్రభునారాయణసింగ్ మాట్లాడుతూ, ఉభయ సభలలోను ఒకసారి బడ్జెట్ ప్రతిపాదించవలసి వస్తుందని, విధానసభ రేపటి వరకు వాయిదా పడినందున, రేపుకూడా ప్రతిపాదనను వాయిదా వేయాలనుకుంటున్నామనితెలిపారు.

సభ్యుడు శ్రీ శర్మ సభను వాయిదా వేస్తూ, బడ్జెట్ లభ్యతపై నందుకు దానిని యథాతథంగా పరిశీలించాలని సభ్యులను కోరారు.

బడ్జెట్ ప్రతిపాదించడానికి ప్రభుత్వానికి గల అర్హతలపై వచ్చిన అభ్యంతరంపై ఆయన ఎలా [illegible] నిర్ణయం యివలేదు.

గోపాలరెడ్డితో సి. బి. గుప్తా చర్చలు

లక్నో, డిసెంబరు 18: ఉత్తరప్రదేశ్ విధాన సభలోని కాంగ్రెస్ ప్రతిపక్షం నాయకుడు శ్రీ సి. బి. గుప్తా నేటి సాయంత్రం రాష్ట్ర గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిని కలుసుకున్నారు.

'ప్రధానమైన విధాన సమస్యపై ప్రభుత్వ పరాజయం పర్యవసానంగా నిర్మితమైన పరిస్థితిని గురించి శ్రీ గుప్తా శ్రీ గోపాలరెడ్డికి వివరించినట్లు తెలుస్తున్నది.

చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక బిల్లు: లోక్‌సభలో ప్రతిపక్షాల విమర్శ

చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధ బిల్లును నేడు లోక్‌సభలో ఫార్వర్డు బ్లాక్ తప్ప మిగతా అన్ని ప్రతిపక్షాల సభ్యులూ తీవ్రంగా ప్రతిఘటించారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 18:

ఫార్వర్డ్ బ్లాక్‌కు ప్రతినిధి శ్రీ అమీయనాథ్ బోస్ కూడా బిల్లుకు సానుభూతి తెలుపుతూనే యున్నారు. సరిహద్దులలో రెండు శత్రు దేశాలు చైనా, పాకిస్తాన్‌లు విద్రోహ చర్యలను తలపెడుతున్న సమయంలోను, పశ్చిమబెంగాల్‌లోని కొందరు వ్యక్తులు బహిరంగంగా చైనాను సమర్థిస్తున్న సమయంలోను ప్రభుత్వానికి యీ బిల్లులో పేర్కొన్న అధికారాలు ఉండవలసినవని ఆయన చెప్పారు.

ఆణచివేయడానికి యీ బిల్లు మరో సాధనం కాగలదని ఇతర ప్రతిపక్షాల సభ్యులు వాదించారు. ప్రతిపక్షాలను దెబ్బతీయడానికి కాంగ్రెస్ పార్టీ యీ బిల్లును ఉపయోగించవచ్చునన్న భయాన్ని కూడా వారు వ్యక్తం చేశారు.

బిల్లు ముసాయిదాలో సంయుక్త సంఘం చేసిన సూచనలను అంతకుముందు దేశీయాంగమంత్రి శ్రీ ఎస్. ఎన్ వివరించారు. వారు బిల్లును ప్రతిపాదిస్తూ అందుకు కృషి చేసే వ్యక్తులు, సంస్థల కార్యకలాపాలను అదుపులో పెట్టే అధికారాన్ని యీ బిల్లు ప్రభుత్వానికి ఇస్తోందని, యీ బిల్లును పార్టీ దృష్ట్యా కాక దేశ సమైక్యతా దృష్టితో చూడవలసిందని శ్రీ చవాన్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌పార్టీ సభ్యులు బిల్లును సమర్థించి, ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తున్నందుకు ప్రతిపక్షాలను హేళన చేశారు. మిజో, నాగా తిరుగుబాటుదారులపై కఠిన చర్య తీసికొనాలని ప్రతిపక్షాలవారు కోరారనీ, కాని యీ చర్యకు వీలుగా ఉండే బిల్లును ప్రభుత్వం తీసుకువచ్చినప్పుడు దీనిని వీరు ప్రతిఘటిస్తున్నారనీ అన్నారు.

బిల్లుపై చర్చ పూర్తికాలేదు. రేపు మరల జరుగుతుంది.

ఆస్ట్రేలియా ప్రధానిగా జాన్ మెక్‌ఎవిన్

పర్త్ పీ, డిసెంబరు 18: ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ హెరాల్డ్ హోల్ట్ సజీవంగా ఆగుపించగలరన్నఆశనేటితో త్రెయింకడ్డాడు పూర్తిగా అంతరించి పోయింది.

నీటిలో పడగానే గాలింపుదళాలను నిస్పృహ ఆవరించింది.

నేడు రోజంతా హెలికాప్టర్లు సముద్రం పైన, తీరంవెంట గాలింపు జరుపుతూనే వున్నాయి.

అన్వేషకులు బయలుదేరడాన్ని అనలో కిస్తూ, సముద్ర తీరాన వున్న నిడుపైన గట్టు మీద శ్రీ హెరాల్డ్ సతీమణినిబ్బరంగా నిలబడివున్నది.

ముమ్మరమైనదీ జరుగని విధంగా, దేశ నాయకత్వ విషయంలో ఎదురైన కొత్తతరహా సమస్యపై రాజ్యాంగ, న్యాయ నిపుణులతో ఉపప్రధాని శ్రీ జాన్‌మెకిలర్ రాజధానిలో రోజల్లా సమాలోచనలు జరుపుతూనే వున్నారు.

రేపు తెల్లవారేటరకు శ్రీ హోల్ట్‌కోసం గాలింపును నిలిపివేస్తూ అధికారిత్య ఉత్తర్వులు జారీ అయినాయి. అయితే సముద్ర తీరమంతటా నిఘా ఏర్పాటు చేయబడింది.

ప్రధాని పదవిని స్వీకరించవలసిందని గవర్నర్‌జనరల్ లార్డ్ కాసీ శ్రీ జాన్‌మెకెవిన్‌ను నేటి అర్ధరాత్రి కోరారు. ఆయన రేపు ప్రమాణస్వీకారం చేస్తారని లార్డ్ చెప్పారు.

శుక్రవారం మధ్యాహ్నం మెల్‌బోర్న్‌లోని సెయింట్ పీల్స్ చర్చిలో శ్రీ హోల్ట్ స్మారక ప్రార్థనలు జరుగుతాయని ఆయన ప్రకటించారు.

శ్రీమతి హోల్ట్‌కు ఇందిరాగాంధి సానుభూతి

శ్రీ హోల్ట్ సతీమణికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒక సానుభూతి సందే

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంచితే అదనపు ఖర్చు కేంద్రమే భరించాలి

లోక్‌సభలో మొరార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19

నిన్న ప్రకటించిన అదనపు కరువుభత్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల కరువుభత్యానికయ్యే అదనపు ఖర్చును కేంద్రం భరించదని ఉప ఎధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు

రాష్ట్రప్రభుత్వాలు తమ ఉద్యోగులకు డి. ఎ. పెంచడానికి నిర్ణయించుకుంటే, అందుకయ్యే ఖర్చును ఆ ప్రభుత్వాలే భరించాలని ఆయన స్పష్టం చేశారు.

శ్రీమతి తారకేశ్వరినిన్హా, మరికొందరు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు శ్రీ మొరార్జీ సమాధానమిస్తూ, ధరల పరిస్థితి అదుపులోనే వుంటున్నదని, ఇంతకుముందు రిజిస్టరు చేయబడిన ధరల పెరుగుదల మూలవిలువ డి. ఎ. ప్రస్తుతం పెంచబడిందని తెలిపారు.

శ్రీ మొరార్జీ ఇంకా యిలా చెప్పారు : "ప్రస్తుతం ధరలు తగ్గిపోయాయి. ఇవి ఇంకా పెరుగుతాయని నేను భావించడంలేదు. అయితే ధరల పెరుగుదల అసలు ఏమీ వుండబోదని ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరు.

కేంద్రప్రభుత్వం డి. ఎ. పెంచుతూ ప్రకటించినందువల్ల ఆర్థికంగా వచ్చే సరిదూలను గురించి శ్రీమతి తారకేశ్వరీసిన్హా ప్రశ్నించారు.

తమ ఉద్యోగులకు కూడా అదనపు కరువుభత్యం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాలు కోరినవా అని, జాతీయాభివృద్ధిమండలి సమావేశంలో ఇటీవల ఈ విషయమై ప్రస్తావించబడినదా అని కూడా ఆమె ప్రశ్నించారు.

డి. ఎ. పెంచితే బడ్జెట్‌లో ఎంత లోటు వస్తుందని ప్రశ్నించారు.

శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ మాట్లాడుతూ, ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలంకాగా, ధరలు అదుపులోనే వున్నవని శ్రీ మొరార్జీ చెప్పి సాహసించడం విజంగా 'అభినందనీయ'మని అన్నారు.

శ్రీ సోంధి : "విప్లవ మీరు కలకత్తాలో జరిపిన ప్రకటన ప్రకారం దేశ ఆర్థికపరిస్థితి మెత్తంమీద మెరుగ్గా వున్నట్లయితే కరువుభత్యంపై గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫారసులను వున్నదున్నట్లుగా అమలుపరుస్తారా?

శ్రీ హేమ్‌బారువా : "ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైనందున జాతీయ కనీస వేతనం జాతీయ వేతన పథకం ప్రవేశపెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?"

కరువుభత్యం పెంచినందువల్ల కేంద్రానికి సాలీనా 30 కోట్ల రూపాయలు ఖర్చుకగలదని మొరార్జీ చెప్పారు.

జాతీయ వేతన పథకాన్ని రూపొందించాలని శ్రీ హేమ్‌బారువా చెప్పిన సూచనను ఆయన నిరాకరించారు.

ఈ పథకం రూపొందించడానికి సమయం లేదనీ, అందుచేత విశాలగ్రస్తమైన ఈ సమస్యను ముందుందు పరిశీలించడానికి తనకు అభ్యంతరం లేదని అన్నారు.

శ్రీ సోంధి ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానమిస్తూ, గజేంద్రగడ్కర్ కమిషన్ నివేదికను వున్నదున్నట్లుగా ప్రభుత్వం అమలుపరచదని స్పష్టం చేశారు

ఆర్థిక పరిస్థితి మెరుగు పడే అవకాశాలు బాగా వున్నవని మాత్రమే తాను కలకత్తాలో ప్రకటించానని, మెరుగు పడడం వెంటనే జరుగుతుందని తాను భావించలేదని వివరించారు.

—:o:—

బెంగాల్‌లో 1250 మంది అరెస్టు

శాసనోల్లంఘనోద్యమం తొలి రోజు వివరాలు

కలకత్తా, డిసెంబర్ 19—శాసనోల్లంఘనోద్యమం తొలిరోజున పశ్చిమ బెంగాల్‌లో నిన్న 1250 మంది అరెస్టు అయినారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ, మరి ముగ్గురు మాజీ మంత్రులతో సహా 13 మంది శాసన సభ్యులు అరెస్టు అయినారు.

నగరంలో నిన్న అరెస్టు అయిన 278 మందిలో తొమ్మిదిమంది మహిళలు.

కొత్త మంత్రివర్గం ఏర్పడినప్పటినుంచి కలకత్తా మినహా పశ్చిమ బెంగాల్‌లో నిన్నటి వరకు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద 4800 ల మందిని అరెస్టు చేశారు.

కలకత్తాలో టాక్సీకారు దగం

విద్యార్థులచర్య: పోలీసులపై రాళ్ళు రువ్వడం

కలకత్తా, డిసెంబర్ 19: నిన్న కలకత్తాలోని మహులాన ఆజాద్ కళాశాలముందు జరిగిన విద్యార్థుల విద్యార్థులు ఒక టాక్సీకారుకు నిప్పు పెట్టారు. కళాశాల ఆవరణనుంచి పోలీసులపైకి బాంబులను బాణాలను విసరడం జరిగింది.

అయితే విద్యార్థులు దుర్జన్య చర్యలకు తలపడకుండా గుంపు నిరోధిస్తామని కళాశాల అధికారులు పోలీసులకు చెప్పారు. ఆ తర్వాత కూడా కళాశాలలోపలినుంచి బాణాలు, రాళ్ళు రువ్వడం జరిగింది.

ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి అవసరమైతే విద్యా సంస్థలలోకి ప్రవేశించవలసిందిగా పోలీసులకు సలహా ఇవ్వడం జరిగినట్లు హోం శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అంతకు ముందు నేడు ఉదయం ప్రెసిడెన్సీ కళాశాల ఆవరణలో విద్యార్థులలో రెండువర్గాలమధ్య ఘర్షణ జరిగింది. వివరాలు ఇంకా తెలియలేదు.

24 పరగణాల జిల్లాలోని బరాసత్‌లో శక్తివంతమైన రెండు బాంబులు విసరడం జరిగింది.

విరిగిన చేతిని అతికించే యత్నం

బోస్టన్: వైద్యుల కృషి

బోస్టన్, మసాచుసెట్స్, డిసెంబర్ 19—జెఫ్రీరోత్ అనే అయిదేండ్ల బాలుడు తన తల్లిదండ్రులతో కలసి ఇక్కడ ఒక రుకాణానికి వెళ్లినప్పుడు కాలు జారి పడిపోయాడు. అలా పడిపోయినప్పుడు అతడి చేయి పని చేస్తున్న ఎలివేటర్‌లో చిక్కుకొని విరిగిపోయింది.

ఆ చేతిని అతికించడానికి మసాచుసెట్స్ జనరల్ ఆసుపత్రిలోని అయిదుగురు శస్త్రవైద్యులు గత రాత్రి ఏడు గంటలసేపు కృషి చేశారు.

ఈ చికిత్స విజయవంతమవుతుందో లేదో నిర్ణయించి ఇప్పుడే చెప్పలేమనివారు అన్నారు.

జెఫ్రీ చేయి కనుక అతుక్కొన్నట్లయితే ఈ ఆసుపత్రిలో విజయవంతమైన అదేరకమైన శస్త్ర చికిత్సలలో ఇది నూరవది అవుతుంది. ప్రపంచంలోనే ఇలాంటి తరహా శస్త్ర చికిత్సను 1962 లో ఈ ఆసుపత్రిలోనే చేర్చారు.

లండన్ హైకమిషన్ పదవి నియామకం

రాజకీయ పోషణకై వాడుతున్నారన్న ఆరోపణ ప్రధానిచే తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 19—లండన్‌లోని భారత హైకమిషనర్ పదవిని ఒక పరాజితుడైన కాంగ్రెసు వాదికి రాజకీయ పోషణ కల్పించడానికే ప్రభుత్వం వాడుతున్నదనే ఆరోపణను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడు తిరస్కరించారు.

ఈ పదవిని మాజీమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యానికి మాజీ ఆర్థిక మంత్రి శ్రీ శరణ్ చౌధురికి, మాజీ న్యాయమంత్రి శ్రీ అశోక్‌సేన్‌లకు ఇవ్వజూపారని శ్రీ గుప్తా ఆరోపించారు. వారు ఈ అవకాశాలను వ్యక్తిగత పైన కారణాలవల్ల వదులుకున్నారని అంటూ శ్రీ గుప్తా ఆ వ్యక్తిగత మైన కారణాలు యేమిటన్నారు. అట్టి పదవులకు వ్యక్తులను ఎన్నికచేసేటందుకు ఒక పార్లమెంటరీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని గూడా శ్రీ గుప్తా కోరారు.

శ్రీమతి గాంధీ తమ సమాధానంలో శ్రీ గుప్తా కేవలం వార్తా పత్రికలు చదివి ఇట్లా అంటున్నారని, వాటికి ఆధారాలు లేవని పేర్కొన్నారు.

శ్రీ గుప్తా తనకు శ్రీ అశోక్‌సేన్ ఈ పదవిని ఆయనకు ఇవ్వబోగా వద్దన్నామని తనతో చెప్పారని అంటూ, అయితే శ్రీ సేన్ అబద్ధమాడారని ప్రధాని అంటున్నారా? అని ప్రశ్నించారు.

శ్రీమతి గాంధీ : నేను ఎవరుఎవర్ని ఎలాటి ప్రశ్నలు వేశారు అన్న విషయాలలోకి పోను.

ఆ పదవిని రాజకీయ పోషణ కల్పించేటందుకుమాత్రం వాడటంలేదు. అలా వచ్చిన ఆరోపణను ఖండిస్తున్నాను.

అంతకు పూర్వం శ్రీ ఎం. పి. భార్గవ ఒక ప్రశ్నవేస్తూ హైకమిషనర్ పదవి ఎందుకు 9 మాసాలు ఖాళీగా వుంచబడ్డది ? అని అడిగారు. వాటినంత మంది అర్హులగల వ్యక్తులు లేరా? అని అడిగారు.

విదేశాంగ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ ఫఖర్ జవాబు చెబుతూ, ఎన్నికకు బడిన వ్యక్తి చివరి క్షణాల్లో వ్యక్తిగతమైన కారణంగా వెళ్లలేక పోయారని అన్నారు.

సీనియారిటీ, అనుభవంగల తాత్కాలిక హైకమిషనర్‌లు పదవిని నిర్వహిస్తున్నారని, సరియైన వ్యక్తి దొరకగానే నియమితులు కాగలరని ఆయన చెప్పారు.

మొహరు హోంమంత్రి గైర్‌హాజరు

శాసన సభలో రభస

బెంగుళూరు, డిసెంబరు 19: రాష్ట్ర శాసన సభకు గత మూడు రోజులుగా అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. వి. రామారావు హాజరు కాకపోవడం నేడు సభలో కొంత ఉద్రేక పరిస్థితిని కలుగచేసింది.

గత శనివారం ముఖ్యమంత్రికి రాజినామా సమర్పించిన తరువాత శ్రీ రామారావు శాసన సభ కార్యకలాపాలకు హాజరు కావడంలేదు. 21 వ తేదీ ఢిల్లీనుంచి తిరిగి వచ్చేవరకు రాజినామాను పరిశీలించనని ముఖ్యమంత్రి చెప్పి ఉన్నారు.

హోంమంత్రి వరుసగా సభకు హాజరు కాకపోవడం సభా హక్కుల భంగం కలిగించినట్లు కాగలదని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. మంత్రి బాధ్యతలనుంచి గవర్నర్ వైదొలగించేవరకు ఆయన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించవచ్చునన్నారు. హోంమంత్రి బాధ్యతలను ఎవరు నిర్వర్తిస్తున్నారని సభ పతిని ప్రతిపక్షాల నాయకులు ప్రశ్నించారు.

హోంమంత్రికి హోం శాఖకుగల ఇబ్బందులను అవసరమైన వారు తెలియచేయవచ్చునని సభాపతి చెప్పారు.

మ్యాడిల్, డిసెంబర్ 19 : జారీసంఘం నివేదికపై చర్చజరపాలన్న కాంగ్రెసు సభ్యుడు శ్రీ అమృత నహాటా అభ్యర్థనను లోకసభలో సభాపతి నేడు తోసివేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ:

బి.ఎస్‌సి. (ఎన్.ఆర్.) ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 19 : 1967 నవంబరులో జరిగిన బి. ఎస్‌సి (న్యూ రెగ్యులేషన్స్) పరీక్షా ఫలితాలు :—

బి. ఎస్ సి. మొదటి సంవత్సరం: 8148 232 60 776

9189 215 457 59 60 67 73 668 782 83

10157 302 630 34 36 745

11000 54 60 490 771 956

12113 15 525 626 36 68 13353 94

రెండవ సంవత్సరం : 8040 8539 9940 11173.

బి. ఎస్‌సి. పార్టు I

8617 ఎం. శ్యామసుందర్ ఫస్ట్ డివిజన్‌లో ఉత్తీర్ణుడైనాడు.

సెకండ్ డివిజన్: 8040 8523 8624 9553 9614 9755 10036 11173.

థర్డ్ డివిజన్: 8031 33 34 48 58 81 481 539 626.

9002 181 200 58 524 54 772 940 41.

10032 46 212 47 901.

11087 118 90 416 30 600 50 53 918 21.

12045 783 86 87 88 90 817 23 67 85 86 942 66 69.

బి. ఎస్‌సి మూడవ సంవత్సరం పార్ట్ II

ఫస్ట్ డివిజన్ (మొదట ప్రకటం): 8114 వి. సాయిలు, 10116 టి. జనార్దనరావు.

సెకండ్ డివిజన్ (నెంబర్లవారీగా): 8111 13 703 28 31 32 36 37 54 9031 51 352 53 643 52 53 10091 95 98 99 113 14 15 17 18 19 23 25 271 390 94 95 97 516 947 49 50

11228 49 736 37 59 948 12342 52 53 54 61 13117

థర్డ్ డివిజన్ (నెంబర్లవారీగా): 8109 689 730 934 35 38 45 9032 46 338 42 45 50 54 665 779

10072 84 89 90 92 93 97 100 01 02 12 391 93 830 944.

11233 37 39 51 52 53 56 59 60 61 487 726 46.

12339 55 58.

13070 97 99 101 02 07 08 13 15 16 290 92.

బి. ఎస్‌సి. స్పెషల్ పార్ట్ I

సెకండ్ డివిజన్: 8119 20 23 24 25 28 33 34 35 36.

థర్డ్ డివిజన్: 8116 26 27 29 41 42.

ఈ క్రింది నెంబర్లు గల విద్యార్థులు నిలిపివేయబడినవి: 10071 83 268 11610 78.

25—12—67 తేదీనాటి హార్వర్డ్ జాబితాలు లభించి ప్రిన్సిపాల్‌నుండి పొందవచ్చును.

కలకత్తాలో కొనండి
సజీవములు & నగలు
రోమ్‌గోల్డ్ 22 క్యారెట్ బంగారం
కలిగి లేని నగలు
మినర్వా జ్యూయలర్
పెద్ద కొనండి.
స్థాపితము 1893
12, నేతాజీరోడ్, మద్రాసు-
లోకండిషన్డ్ షోరూమ్
పని వేళలు ఉ. 9—1 &
సా. 3—7. ఆదివారం ౫

లాభదాయకం అధునాతనం అయిన చిన్న తరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగానైనా సహాయ పరిశ్రమగానైనా అనుసరించ దలచుకున్నవారు 'అధునాతన కుటీర పరిశ్రమలు' అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన అనువర్తిశ్రమలు, ముడిసరుకులు దొరుకుచోట్లు, యంత్రాలను కొనుగోలు పద్ధతిని తెప్పించుకోవడం, అనువర్తిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా యెన్నో విషయాలు దీన్లో ఉన్నాయి. 960 పుటలు, 350 బొమ్మలు, గుడ్డ బైండు ప్రతి ధర రూ. 15–50, తపాలా ఖర్చు రూ. 2–00. ఇతర భాషలు : ఇంగ్లీషు, మరాఠి రూ. 15–50, హిందీ రూ. 16–00 గుజరాతి, మళయాళం, తమిళం, కన్నడం రు. 13.
COTTAGE INDUSTRY (APD-47) P. B. 1262. Behind Recruting office, Near Red Fort, Jamuna Road, Delhi-6. Telephone : 262835



టివియస్
డెలివరీ వ్యాన్‌బాడీ
అతి విస్తారంగా వుంటుంది

పెట్రోలు నూనె ఇతర నిర్వహణ ఖర్చులు తగ్గించుకోండి. ట్రిప్పులు ఎక్కువచేసి లాభాలను అధికం చేయండి. ఎక్కువ సామానులకు అనువుగా అతి విస్తారంగా వుండేటట్టు టివియస్‌వారు నిర్మించిన డెలివరీ వ్యానులను వాడండి. అతి తేలికగా చాలా సరుకులను తీసుకెళ్లేటట్టు, నూనె పెట్రోలు లైదు ఖర్చులు తగ్గేటట్టు, ఏళ్ల తరబడి పనిచేసేటట్టు నిర్మింపబడింది.

బాడీ నిర్మాణంలో సుమారు 40 ఏళ్ల విస్తృతమైన అనుభవంతో టివియస్ వ్యక్తిగత అవసరాలకు అనుగుణ్యంగా ఏరకపు ఛాసీసులమీదైనా సరే బాగా వున్నవి తేలికైన బాడీలను నిర్మిస్తారు.

TVS

టివియస్ భారతదేశంలో పెద్ద బాడీ నిర్మాణక సంస్థ

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై (టివియస్ కంపెనీలకు చెందిన సంస్థ)

కేంద్ర సర్వీసుల్లో నియామకం పద్ధతి

హిందీయేతరులకు సంతృప్తికరమైన మార్గం కనుగొనడానికి కాంగ్రెస్ పార్టీలో చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19—యూనియన్ సర్వీసులలోని అభ్యర్థులను తీసుకునే సందర్భంలో హిందీయేతర రాష్ట్రాల వారికి సంతృప్తికరంగా వుండే ఒక సూత్రాన్ని కనుగొనడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో ఇష్టాగోష్ఠి చర్చలు సాగుతున్నాయి.

గత శనివారంనాడు లోకసభ ఆమోదించిన అధికార తీర్మానం ప్రకారం యూనియన్ సర్వీసులలో చేరదలచుకొనే వారికి రిక్రూట్‌మెంట్ దశలో హిందీలో లేదా ఇంగ్లీషులో పరిజ్ఞానం నిర్బంధంగా వుండవలసి వుంది.

